## క్లుప్తంగా

### పారిశుధ్య పనులు

టేక్మాల్(మెదక్): మండల కేంద్రం టేక్మాల్‌లో సర్పంచ్ నాయికోటి సుప్రజా ఆధ్వర్యంలో గురువారం గ్రామంలో ప్రత్యేక పారిశుధ్య పనులు నిర్వహించారు. మురికి కాల్వలు శుభ్రం చేయడంతో పాటు చెత్త చెదారం తొలగించారు. నీటి ట్యాంకులు, మురుగు కాల్వల్లో బ్లీచింగ్ పౌడర్ వేస్తూ పారిశుధ్య కార్యక్రమాలను కొనసాగించారు. వర్షాకాలంలో పరిసరాల పరిశుభ్రతలపై అవగాహన కల్పించారు. నీటి తొట్లలో ఎప్పటికప్పుడు నీటిని తొలగించాలని, సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఈఓ కమలబాయి తదితరులు ఉన్నారు.

### యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

శివ్వంపేట(నర్సాపూర్): యోగాతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని కృషి విజ్ఞాన గ్రామీణాభివృద్ధి సంస్థ అధ్యక్షుడు లక్ష్మీకాంతరావు, సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మండలంలోని కొంతన్‌పల్లి ఉన్నత పాఠశాలలో గురువారం కృషి విజ్ఞాన ఆధ్వర్యంలో యోగా మహోత్సవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ యోగా శిక్షకుడు మురుగన్ కోటేశ్వర్‌రావుతో విద్యార్థులకు జీవన విధానం గురించి అవగాహన కల్పించడంతో పాటు పలు ఆసనాలు నేర్పించారు.

### ఉచిత వైద్యశిబిరం

చేగుంట(తూప్రాన్): మండలంలోని చిన్నశివనూర్ గ్రామంలో మెడిసిటీ ఆస్పత్రి ఆధ్వర్యంలో గురువారం ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో 115 మంది వైద్య పరీక్షలు చేయించుకోగా వారికి ఉచితంగా మందులను అందించి 48 మందికి వివిధ సమస్యలకు శస్త్ర చికిత్సలకు రిఫర్ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ అశోక్, ఉపసర్పంచ్ స్వామి, మెడిసిటీ వైద్యులు గాంధీ, శ్రేయ, లక్ష్మీచంద్రిక, పూజతో పాటు గ్రామ నాయకులు పాల్గొన్నారు.

### సీఎం రిలీఫ్ ఫండ్ వరం

శివ్వంపేట(నర్సాపూర్): పేద, మధ్య తరగతి కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఉపయోగపడుతుందని పీఏసీఎస్ చైర్మన్ చింతల వెంకట్‌రామిరెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని కొంతన్‌పల్లి గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన చెక్కులు లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఇందిర తదితరులు పాల్గొన్నారు.

రామాయంపేట(మెదక్): పట్టణంలో మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్ గురువారం లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు అనిల్‌కుమార్, సుందర్‌సింగ్, బీఆర్ఎస్ నాయకులు చంద్రపు కొండల్‌రెడ్డి, సరాపు శ్యాం, తదితరులు పాల్గొన్నారు.

### పెరిగిన కూరగాయల ధరలు

కౌడిపల్లి(నర్సాపూర్): మండల కేంద్రమైన కౌడిపల్లిలో గురువారం అంగడిలో కూరగాయాల ధరలు బగ్గుమన్నాయి. టమాట కిలో రూ. 120 ధర ఉండగా వంకాయ, బెండకాయ, కాకరకాయ కిలో రూ. 80 ధర ఉంది. గోరు చిక్కుడు మాత్రం కాస్త తక్కువగా కిలో రూ. 40 ఉంది ఆకుకూరలు పది రూపాయలకు కట్ట ఇచ్చారు. ధరల పెరుగుదలతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు.

### అందుబాటులో ఉంటా

మైనంపల్లి రోహిత్

చిన్నశంకరంపేట(మెదక్): పేదలకు ఎల్లవేళల అందుబాటులో ఉండి సేవ చేస్తానని మైనంపల్లి సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ చైర్మన్ మైనంపల్లి రోహిత్ అన్నారు. గురువారం మండలంలోని మిర్జాపల్లి, చందాపూర్, ధరిపల్లి గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా మిర్జాపల్లిలో పోచమ్మ బోనాల ఉత్సవాల్లో పాల్గొని బోనం సమర్పించారు. అనంతరం గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మన్నె సత్యనారాయణ కూతురు పేరున రూ.25 వేల ఫిక్సిడ్ డిపాజిట్ చేసిన బాండ్‌ను అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ రాజిరెడ్డి, నరేందర్, అరుణప్రభాకర్, మనోజ్, రంగారావు, సత్యనారాయణ, నాయకులు సంజీవ్, పోలంపల్లి రాజు, రాజాసింగ్, అంజయ్య, రుక్మొద్దీన్ పాల్గొన్నారు.

### పార్టీలు వీడి ఒకే గొడుకు కిందకు రావాలి

శివ్వంపేట(నర్సాపూర్): బీసీ గళం విప్పాలంటే రాజకీయ పార్టీలు విడి ఒకే గొడుగు కిందికి వచ్చి పోరాడాలని బీఆర్ఎస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు పిట్ల సత్యనారాయణ అన్నారు. గురువారం శివ్వంపేటలో ఆయన మాట్లాడుతూ.. అధికార పార్టీలో ఉంటూ బీసీ గళం విప్పడం ద్వారా ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. కార్యక్రమంలో శివ్వంపేట సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు లక్ష్మినర్సయ్య, కొండల్, వెంకటేష్, రాజు ఉన్నారు.

### బీటీరోడ్ల మరమ్మతులకు నిధులు మంజూరు

చేగుంట(తూప్రాన్): మండలంలోని పలు గ్రామాల బీటీ రోడ్ల మరమ్మతులకు రూ.5కోట్ల 63 లక్షలు మంజూరైనట్లు బీజేపీ మండలాధ్యక్షుడు భూపాల్ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్యే రఘునందన్‌రావు కోరిక మేరకు మండలంలోని 8 రోడ్ల మరమ్మతులకు మొత్తం రూ.5 కోట్ల 63 లక్షల 22వేలు మంజూరీ చేయించిన ఎమ్మెల్యే రఘునందన్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు, ఉన్నారు.

# కనీస వేతనాలు అమలు చేయాలి

సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి




తూప్రాన్: మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి

తూప్రాన్: గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మికుల డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఏ.మహేందర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఎంపీడీఓ కార్యాలయం ఎదుట సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ పంచాయతీ కార్మికుల కృషితోనే రాష్ట్రానికి ఉత్తమ అవార్డులు దక్కాయని, దీనికి కారణమైన కార్మికులను పట్టించుకోకపోవడం సరికాదన్నారు. జిల్లాలో 469 పంచాయతీల్లో సుమారు వేయి మందికి పైగా కార్మికులు పని చేస్తున్నారని, వీరందరిని పర్మినెంట్, కనీస వేతనం, పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా అందించాలని కోరారు. కార్యక్రమంలో ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి గుడాల రవీంద్ర ప్రసాద్, మండల కార్యదర్శి శేఖర్, స్వామి, మల్లమ్మ, శంకరయ్య, రమేశ్, నర్సింలు, వరమ్మ, సురేశ్, రాములు, యాదగిరి, సాయిలు, సత్తెమ్మ, ఆయా గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

**టేక్మాల్‌లో..**

టేక్మాల్(మెదక్): పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి బస్వరాజ్ కోరారు. కార్మికులతో కలిసి టేక్మాల్ ఎంపీపీ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. అనంతరం మాట్లాడుతూ.. పంచాయతీలలో వివిధ కేటగిరీల్లో పని చేస్తున్న ఎలక్ట్రీషియన్లు, బోర్ మెకానిక్‌లు, కారోబార్లకు కనీస వేతనం అందక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు పెంటయ్య, నాయకులు సదానంద, మల్లేశం, సత్యమ్మ, సాయిలు తదితరులు ఉన్నారు.

నిజాంపేట(మెదక్): మండల కేంద్రంలో పంచాయతీ కార్మికులు నిరసన తెలిపారు. కార్మికుల సంఘం అధ్యక్షుడు ప్రవీణ్, పోచమ్మ, ఎల్లయ్య, జమున, తిరుమలి, రాజవ్వ, ఏసు ఇందిరా నర్సవ్వ శ్యామల, కిషన్, రాములు, మల్లేశం, కార్మికులు పాల్గొన్నారు.

కౌడిపల్లి(నర్సాపూర్): గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యేవరకు సమ్మె కొనసాగుతుందని సీఐటీయూ జిల్లా కోషాధికారి నర్సమ్మ అన్నారు. గురువారం కౌడిపల్లి బస్టాండ్ సమీపంలో గ్రామ పంచాయతీ కార్మికులు సమ్మె ప్రారంభించారు. మల్టీపర్పస్ పనిని రద్దు చేయాలని, రాజకీయ వేధింపులు, అక్రమ తొలగింపులు చేయవద్దన్నారు. కరోబార్ బిల్ కలెక్టర్‌లకు స్పెషల్ స్టేటస్ కల్పించాలన్నారు. కార్మికులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ప్రతీనెల సబ్బులు, నూనెలు ఇవ్వాలన్నారు. కార్మికులకు వేతనాల బడ్జెట్ ద్వారా ప్రభుత్వం నేరుగా చెల్లించాలన్నారు. అధ్యక్షుడు ఎల్లం, ఉపాధ్యక్షుడు భూషనం, నర్సింలు, భూమయ్య, కిష్టయ్య, గోపాల్, పద్మారావ్, రాయగిరి, శివ్వయ్య, రెడ్డి రాజు, శేఖులు, కుమార్ సుభాష్, సత్తయ్య, లక్ష్మి, జయమ్మ, సుమలత తదితరులు పాల్గొన్నారు.



నర్సాపూర్‌లో..

కొల్చారం(నర్సాపూర్): మండల కేంద్రం కొల్చారంలో గ్రామ పంచాయతీ కార్మికులు సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. కార్మికుల సమ్మెకు సీఐటీయూ జిల్లా కోశాధికారి, గౌరవ అధ్యక్షురాలు నర్సమ్మ హాజరై ధర్నాకు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు హరి, జయబాలు, కృష్ణ, దాసు, శ్రీహరి, మల్లేశ్, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

నర్సాపూర్: గ్రామ పంచాయతీల్లో పని చేస్తున్న కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కడారి నాగరాజు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం సమీపంలో మండలంలోని గ్రామ పంచాయతీల్లో పని చేస్తున్న కార్మికులు సీఐటీయూ ఆధ్వర్యంలో సమ్మె చేపట్టారు. సమ్మెలో కార్మికులు మహేశ్, చంద్రయ్య, కృష్ణ, మహిపాల్, సంజీవ, వెంకటయ్య, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

మనోహరాబాద్(తూప్రాన్): మండల కేంద్రంలో పంచాయతీ కార్మికులు తమ విధులను బహిష్కరించి సమ్మె చేపట్టారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ కార్మికుల కార్యదర్శి ఆసిఫ్, పంచాయతీ కార్మికులు, నాయకులు కర్రె వీరేశ్, రాములు, స్వామి తదితరులున్నారు.

పెద్దశంకరంపేట(మెదక్): మండలంలోని ఆయా గ్రామ పంచాయతీల కార్మికులు సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహించిన సమ్మెలో సీఐటీయూ మండలాధ్యక్షుడు రాములు, దాసు, సంగయ్య, రత్నయ్య, కిష్టయ్య, జ్యోతి తదితరులున్నారు.

## క్రీడాకారుడికి అభినందన



విద్యార్థిని సన్మానిస్తున్న ఆర్‌డీఓ, ప్రిన్సిపాల్ తదితరులు

నర్సాపూర్: అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని ప్రతిభ చూపిన నర్సాపూర్ అల్లూరి సీతరామరాజు గిరిజన గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థి దేవి ప్రసాద్ అందరికీ ఆదర్శమని ఆర్‌డీఓ శ్రీనివాసులు అన్నారు. ఇటీవల జపాన్‌లో జరిగిన సాఫ్ట్‌బాల్ పోటీలో జాతీయ జట్టు నుంచి నాలుగో స్థానంలో నిలువడంపై హర్షం వ్యక్తం చేసస్తూ గురువారం పాఠశాల నుంచి ర్యాలీ ఆర్‌డీఓ ఆఫీసు వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ శ్రీనివాసులు క్రీడాకారుడు దేవిప్రసాద్‌ను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కళ్యాణి, లెక్చరర్లు, ఉపాధ్యాయులు చార్లెస్, వెంకటయ సుదెంద్ర, కోచ్ షా నవాజ్ తదితరులు పాల్గొన్నారు.

**కోచ్ సహకారంతో..**

ఈ సందర్భంగా క్రీడాకారుడు దేవిప్రసాద్ మాట్లాడుతూ.. కోచ్ షా నవాజ్ స్ఫూర్తితో అంతర్జాతీయ పోటీల్లో పాల్గొనే స్థాయికి ఎదిగానని తెలిపాడు. తండ్రి ప్రకాష్ వ్యవసాయం చేస్తుండగా, తల్లి శోభ ఉపాధ్యాయురాలుగా పని చేస్తుందని, కోచ్ షానవాజ్ అందించిన మెలకువలతో సాఫ్ట్‌బాల్‌పై మక్కువ పెరిగిందన్నాడు.

# బీఆర్ఎస్‌తోనే కార్యకర్తలకు ధీమా

రాష్ట్ర ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి



బీమా చెక్కును అందజేస్తున్న వంటేరు ప్రతాప్

తూప్రాన్: బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడు అండగా ఉంటుందని రాష్ట్ర ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని ఇస్లాంపూర్‌లో తండాలో బీఆర్ఎస్ కార్యకర్త లంబడి శ్రీను అనే వ్యక్తి 2022లో రోడ్డు ప్రమాదంలో మరణించాడు. పార్టీ సభ్యత్వం బీమా సొత్తు రూ.2లక్షల చెక్కును మృతుడి తల్లి దుర్గమ్మకు వంటేరు ప్రతాప్‌రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణగౌడ్, రమేశ్, సంతోష్‌రెడ్డి, కిష్టారెడ్డి, దీపక్‌రెడ్డి, భగవన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

చిన్నశంకరంపేట(మెదక్): మండల కేంద్రంలోని సబ్‌స్టేషన్ మరమ్మతుల కారణంగా శుక్రవారం సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ సతీశ్‌బాబు తెలిపారు. ఉదయం 7 నుంచి సాయంత్రం 6:30 వరకు మండల కేంద్రంతో పాటు రుద్రారం, కామారం గ్రామాల్లో శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు. ఒకవేళ వర్షం పడితే విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉండదన్నారు.

## అంబేడ్కర్ విగ్రహావిష్కరణ



అంబేడ్కర్ విగ్రహావిష్కరణలో సీఐ, తదితరులు

నర్సాపూర్ రూరల్: మండలంలోని చిప్పల్‌తుర్తిలో ఎట్టకేలకు గురువారం డాక్టర్ అంబేడ్కర్ విగ్రహాన్ని నర్సాపూర్ సీఐ షేక్‌లాల్‌మధార్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీఓ వైద్య శ్రీనివాస్, ఎస్ఐ శివకుమార్, సర్పంచ్ శ్యామల లక్ష్మణ్‌గౌడ్, సీఐటీయూ నాయకుడు నాగరాజ్ పాల్గొన్నారు.

## పెద్దశంకరంపేట కాంగ్రెస్ మండలాధ్యక్షుడిగా మధుసూదన్

పెద్దశంకరంపేట(మెదక్): పెద్దశంకరంపేట మండల కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా రాయిని మధుసూదన్ నియమితులయ్యారు. ఈ మేరకు టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు, మాజీ ఎంపీ సురేష్‌షెట్కార్ ఒక ప్రకటనలో గురువారం తెలిపారు. నారాయణఖేడ్ నియోజకవర్గంలోని ఆయా మండలాలకు నూతన అధ్యక్షులును నియమించారు. ఇందులో భాగంగా పెద్దశంకరంపేట మండలం చీలాపల్లికి చెందిన రాయిని మధుసూదన్‌ను మరోసారి అధ్యక్షుడిగా నియమించారు.

# ఇంటింటికీ మొక్కల పంపిణీ



రామాయంపేట(మెదక్): శేరిపల్లిలో మొక్కలను అందజేస్తున్న సర్పంచ్

కొల్చారం(నర్సాపూర్): మండల పరిధిలోని రంగంపేటలో హరితహారంలో భాగంగా గ్రామ సర్పంచ్ సుజాత గురువారం ఇంటింటికి మొక్కలను పంపిణీ చేశారు. గ్రామ పంచాయతీ ఆవరణలో ప్రతి ఒక్కరు ఖాళీ స్థలాల్లో, ఇంటి ముందు మొక్కలు నాటి గ్రామాన్ని పూర్తి హరిత గ్రామంగా తీర్చిదిద్దాలని కోరారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీనివాస్, పీఏసీఎస్ డైరెక్టర్ దుర్గేశ్‌గౌడ్, గ్రామ మైనార్టీ నాయకుడు గౌస్ పాషా, పంచాయతీ కార్యదర్శి ప్రియాంక, తదితరులు పాల్గొన్నారు.

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని వెల్మకన్నలో గురువారం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఇంటింటికి హరితహారం మొక్కలను సర్పంచ్ రాజేదంర్, ఎంపీపీ ఉపాధ్యక్షుడు నవీన్‌గుప్తా, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్‌రెడ్డి గ్రామస్తులకు అందజేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు ప్రవళిక, అఖిల, ఫీల్ అసిస్టెంట్ ముత్యాలు పాల్గొన్నారు.

రామాయంపేట(మెదక్): నార్సింగి మండలంలోని శేరిపల్లి సర్పంచ్ మల్లేశం పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామస్తులకు మొక్కలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కార్యదర్శి నాగరాజు, వార్డు సభ్యులు శ్రీనివాస్, ఉపాధి క్షేత్ర సహాయకుడు రవి, నాయకులు తదితరులున్నారు.

నిజాంపేట(మెదక్): మండలంలోని నస్కల్ గ్రామంలో గురువారం గ్రామపంచాయతీ పాలకవర్గం సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. అనంతరం మండల ఇన్‌చార్జ్ ఎంపీడీఓ రాజేందర్, ఎంపీపీ సిద్ధరాములు చేతుల మీదుగా గ్రామస్తులకు పూల మొక్కలను పంపిణీ చేశారు. సర్పంచ్ కవిత, ఉపసర్పంచ్ జ్యోతి, కార్యదర్శి మమత, వార్డు సభ్యులు మంజుల, నవనీత, నర్సింలు, కారాబర్ శ్రీనివాస్ రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సన్మానం

నర్సాపూర్: తెలంగాణ రాష్ట్ర బీజేపీ ఎన్నికల ప్రచార కమిటీ చైర్మన్‌గా నియమితులైన హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌ను నర్సాపూర్‌కు చెందిన పలువురు బీజేపీ నాయకులు గురువారం కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. నర్సాపూర్ నియోజకవర్గ కన్వీనర్ మల్లేశ్‌గౌడ్, నాయకులు నాగరాజు, ప్రేమ్‌కుమార్ కృష్ణ తదితరులున్నారు.

# బాలల హక్కులపై అవగాహన



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

కొల్చారం(నర్సాపూర్): రాజ్యాంగం ద్వారా బాలలకు కల్పించిన హక్కులకు భంగం కలగకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కైలాస్ సత్యార్థి ఫౌండేషన్ మండల సోషల్ మొబిలైజర్ సత్యనారాయణ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో అక్కడి విద్యార్థులకు బాలల హక్కులపై అవగాహన కల్పించారు. బాల్యవివాహాలకు సంబంధించి ఎలాంటి సమాచారం అందిన చైల్డ్ లైన్ 1098 నెంబర్‌కు సమాచారం అందించాలన్నారు. గ్రామంలో బాల్య వివాహాలను అరికడతామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో సమ్మతి పాఠశాల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్‌రామ్ సేవలు మరువలేనివి

జిల్లా వ్యాప్తంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతిని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



తూప్రాన్‌లో బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



మెదక్ మున్సిపాలిటీ: ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో..



మనోహరాబాద్(తూప్రాన్): గాతోజీగూడెంలో..

# హరితహారం విజయవంతం చేయాలి

పెద్దశంకరంపేట(మెదక్): హరితహారం పకడ్బందీగా చేపట్టాలని ఎంపీడీఓ రఫీక్ ఉన్నీసా అధికారులకు సూచించారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఈజీఎస్ సిబ్బంది, గ్రామ కార్యదర్శులు, సర్పంచ్‌లతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామాల వారీగా నిర్దేశించిన లక్ష్యాన్ని సక్రమంగా చేపట్టాలని, మొక్కలు నాటడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దన్నారు. కార్యక్రమంలో ఎంపీఓ విఠల్‌రెడ్డి, ఈజీఎస్ ఏపీఓ సుధాకర్ తదితరులున్నారు.

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండల వ్యాప్తంగా నిర్దేశించుకున్న హరితాహారం లక్ష్యాన్ని పూర్తి చేయాలని ఎంపీడీఓ శశిప్రభ, ఏపీఓ శ్యాంకుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రమైన చిలప్‌చెడ్ ఎంపీడీఓ కార్యాలయంలో వారు కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామాలలో హరితాహారంలో వెనుకబడి ఉన్నామన్నారు. మండలంలో ఈ విడత లక్ష మొక్కలు నాటాలని ప్రణాళిక రూపొందించామని, ఆ లక్ష్యం దిశగా కార్యదర్శులు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఎంపీఓ తిరుపతి, ఈసీ భగవంత్‌రెడ్డి, కార్యదర్శులు పాల్గొన్నారు.

# శునకాలకు టీకాలు

రామాయంపేట(మెదక్): జినోసిస్ దినోత్సవం సందర్భంగా గురువారం రామాయంపేటలోని ప్రాంతీయ పశువైద్యశాలలో ఆ శాఖ ఏడీ డాక్టర్ తిరుపతి కుక్కలు, పిల్లులకు యాంటీ రాబిస్ వ్యాక్సిన్ వేశారు. కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్ ప్రారంభించారు. మొత్తం 126 కుక్కలు, పిల్లులకు వ్యాక్సిన్ ఇచ్చామని డాక్టర్ తెలిపారు. కార్యక్రమంలో పశువైద్య సహాయకులు సురేశ్, సత్యనారాయణ పాల్గొన్నారు.

నర్సాపూర్: పట్టణంలో పశు సంవర్ధక శాఖ ఆస్పత్రిలో పెంపుడు కుక్కలకు, పిల్లులకు ఉచితంగా టీకాలు చేశామని పశు సంవర్ధక శాఖ ఏడీ డాక్టర్ జనార్దన్‌రావు చెప్పారు. కాగా నర్సాపూర్‌లో టీకాల కార్యక్రమాన్ని జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ విజయశేఖర్‌రెడ్డి పరిశీలించారు.

తూప్రాన్: పశు వైద్య, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పెంపుడు కుక్కలకు టీకాలు వేశామని పశువైద్యాధికారి లక్ష్మి పేర్కొన్నారు.

## సంక్షిప్త వార్తలు

◆ **బ్యాగులు పంపిణీ**

రేగోడ్(మెదక్): మండల కేంద్రం రేగోడ్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చెన్నయ్యగారి చక్రపాణి గురువారం తన పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు బ్యాగులను అందజేశాడు. కార్యక్రమంలో హెచ్‌ఎం లక్ష్మణ్, మైనార్టీ నాయకుడు ఫాజిల్ తదితరులు పాల్గొన్నారు.

◆ **దరఖాస్తుల ఆహ్వానం**

టేక్మాల్(మెదక్): బడి మానేసిన విద్యార్థులకు ఓపెన్ స్కూల్ ఒక మంచి అవకాశమని టేక్మాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం వసంత గురువారం తెలిపారు. టేక్మాల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2023–24 విద్యా సంవత్సరానికి పదో తరగతి, ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈనెల 10 నుంచి తరగతులు ప్రారంభిస్తామన్నారు. ఇంగ్లీష్, తెలుగు, ఉర్దూ మీడియంలో అడ్మిషన్లు జరుగుతున్నాయని, ఆసక్తి గల వారు సెల్ నంబర్ 94901 06409ను సంప్రదించడంతో పాటూ మరింత సమాచారం కొరకు పాఠశాలకు రావాలని సూచించారు.

◆ **గ్రామాభివృద్ధే లక్ష్యం**

శివ్వంపేట(నర్సాపూర్): మండల కేంద్రమైన శివ్వంపేటను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలనే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నట్లు సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. తూప్రాన్ – నర్సాపూర్ ప్రధాన రహదారి నుంచి గ్రామంలోకి వెళ్లే దారిలో కల్వర్టు పనులు గురువారం ప్రారంభించారు.

◆ **విరాళం**

నర్సాపూర్: నర్సాపూర్‌లో నిర్మిస్తున్న అయ్యప్ప స్వామి ఆలయానికి శివ్వంపేట జెడ్పీటీసీ సభ్యుడు పబ్బ మహేశ్‌గుప్తా రూ.ఒక లక్ష 116ల విరాళాన్ని గురువారం ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ అశోక్‌గౌడ్, పలువురు సభ్యులకు అందజేశారు. నర్సాపూర్‌కు చెందిన నీలి అంజయ్యగుప్తా అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి తన వంతు విరాళంగా రూ. 51వేలను ఆలయ కమిటీకి అందచేశారు.

శివ్వంపేట(నర్సాపూర్): మండలంలోని గూడూర్ గ్రామంలో ముస్లింలు పీర్లు నిలబెట్టేందుకు షెడ్డు ఏర్పాటుకు సర్పంచ్ స్వరాజ్యలక్ష్మి చేయూనిచ్చారు. పీర్లు నిలబెట్టే స్థలంలో షెడ్డు లేకపోవడంతో ముస్లింల కోరిక మేరకు రూ.24 వేల 500 విలువ చేసే షెడ్డు సామగ్రి గురువారం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మురళి, వెంకటేశ్ తదితరులు ఉన్నారు.

◆ **మెరుగైన వైద్య చికిత్సకు కృషి**

శివ్వంపేట(నర్సాపూర్): పేద కుటుంబాలకు చెందిన వారు అనారోగ్యంతో పడుతున్న ఇబ్బందుల దృష్ట్యా మెరుగైన చికిత్స కోసం కృషి చేస్తానని జెడ్పీటీసీ మహేశ్‌గుప్తా అన్నారు. గురువారం మండలంలోని టిక్యాదేవమ్మగూడంలో అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న పలు కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయం చేశారు.

◆ **సన్మానం**

చేగుంట(తూప్రాన్): మండల పరిషత్ కార్యాలయంలో నూతనంగా వచ్చిన తహసీల్దార్ స్వప్నను ఎంపీపీ, ఎంపీటీసీలు గురువారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు గణేశ్, నవీన్, సర్పంచ్ భాస్కర్, నాయకులు విశ్వేశ్వర్‌రావు, శివ, రమేశ్ తదితరులు ఉన్నారు.

◆ **సబ్సిడీపై ఎల్‌ఈడీ బల్బుల పంపిణీ**

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని వెల్మకన్నలో సర్పంచ్ కాజిపేట రాజేందర్, ఎంపీపీ ఉపాధ్యక్షుడు నవీన్‌గుప్తా గురువారం గ్రామస్తులకు సబ్సిడీపై ఎల్‌ఈడీ బల్బులు అందజేశారు. గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద కేంద్ర ప్రభుత్వం గ్రామ ఉజాల పథకంలో భాగంగా రూ. 125కు 5ఎల్‌ఈడీ బల్బులు అందజేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రవీన్‌రెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.

◆ **నార్సింగి మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా శ్రీనివాస్‌గౌడ్**

రామాయంపేట(మెదక్): నార్సింగి మండలాధ్యక్షుడిగా శ్రీనివాస్‌గౌడ్‌ను నియమిస్తూ దుబ్బాక సెగ్మెంట్ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ చెరుకు శ్రీనివాసరెడ్డి నియామక పత్రం అందజేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు శ్యాంరెడ్డి, శ్రీనివాస్‌గౌడ్ తదితరులున్నారు.

◆ **వైపర్ కాలేజీకి 75ర్యాంకు**

నర్సాపూర్: తమ కాలేజీకి నేషనల్ ఇన్సిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేంవర్క్‌లో (ఎన్ఐఆర్ఎఫ్)లో 75వ ర్యాంకు వచ్చిందని నర్సాపూర్‌లోని విష్ణు ఇన్స్‌ట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చి (వైపర్) కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. రమేష్ చెప్పారు. ఎన్ఐఆర్ఎఫ్ విద్యా సంస్థల ర్యాంకింగ్‌లను విడుదల చేసిందని, తమ కాలేజీకి జాతీయ స్థాయిలో 75 ర్యాంకు వచ్చిందని, తెలంగాణ ప్రైవేట్ ఫార్మసీ విద్యా సంస్థల విభాగంలో మొదటి స్థానం వచ్చిందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా గురువారం కాలేజీలో సంబరాలు చేశామని ఆయన చెప్పారు. సంబరాలలో శ్రీ విష్ణు ఎడ్యుకేషన్ సొసైటీ వైస్ చైర్మన్ రవిచంద్రన్ రాజగోపాల్, సొసైటీ సెక్రటరీ ఆదిత్య విస్సామ్, తమ కాలేజీ సిబ్బంది పాల్గొన్నారని ఆయన చెప్పారు.

◆ **నియామకం**

నర్సాపూర్: నర్సాపూర్ నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా సుజాతను రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతారావు గురువారం నియమిస్తూ గాంధీ భవన్‌లో ఉత్తర్వులు అందజేశారు. గాంధీభవన్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతారావు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రాజేశ్వరీరావు సమక్షంలో సుజాతకు ఉత్తర్వులు అందజేశారు.

◆ **ఉచిత బస్ పాస్‌ల అందజేత**

చేగుంట(తూప్రాన్): మండలంలోని పెద్దశివునూర్ గ్రామంలో విద్యార్థులకు సర్పంచ్ రుక్మిణీబాయి ఆధ్వర్యంలో ఉచిత బస్ పాస్‌లను అందించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ శ్రీనివాస్, ఆర్టీసీ సిబ్బంది కృష్ణ, సిద్ధిరాములు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

◆ **ఎమ్మెల్యే పరామర్శ**

రామాయంపేట(మెదక్): పట్టణానికి చెందిన కందుకూరి రాజ్యలక్ష్మి, వల్లకాటి బాల్‌రాజ్ ఇటీవల మృతి చెందారు. దీంతో గురువారం మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఆమెవెంట బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు దేవేందర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్, ఇతర నాయకులున్నారు.

